క్లుప్తంగా

డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అడ్మిషన్ల గడువు పెంపు

రామచంద్రపురం: మోడరన్ దూరవిద్యా కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అడ్మిషన్స్ గడువును సెప్టెంబర్ 25 వరకు పొడిగించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత జీవీ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోడరన్ డిస్టెన్స్ సెంటర్ ద్వారా బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ కోర్సులకు అర్హత, ఆసక్తిగా ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు మోడరన్ డిస్టెన్స్ సెంటర్‌కి వచ్చి వివరాలు పొందవచ్చని, 08857–242489, 9293164798 నంబర్లకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు.

జ్వరాలతో అల్లాడుతున్న మూగజీవాలు


కుడుపూరులో జ్వరంతో లేవలేని స్థితిలో ఉన్న ఆవుదూడ

కె.గంగవరం: మండలంలోని కుడుపూరుతో పాటు శివారు గ్రామాలకు చెందిన పశువులు జ్వరాలతో అల్లాడుతున్నాయని పాడి రైతులు ఆవేదన చెందుతున్నారు. గత నెలలో గ్రామంలోని పలు పశువులకు వ్యాక్సిన్ వేయని కారణంగా విషజ్వరాల బారిన పడి లేవలేని స్థితిలో ఉన్నాయని గ్రామానికి చెందిన పాడి రైతు నున్న కృష్ణమూర్తి వాపోతున్నాడు. పశువైద్య సిబ్బందికి చెప్పిన పట్టించుకోవడం లేదని మూగజీవాల ప్రాణాలంటే ఎవరికి లెక్కలేకుండా పోయిందని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా పశువైద్య శిబ్బంది గ్రామంలో శిబిరం ఏర్పాటు చేసి మూగజీవాలకు చికిత్స చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న హెచ్ఎం వెంకటేశ్వరరావు తదితరులు

కె.గంగవరం: స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం దాతలు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పేరాబత్తుల నాగేశ్వరరావు సుమారు 8 వేలు విలువ చేసే పుస్తకాలు, పెన్నులను విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హీరో పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా పంపిణీ చేశామన్నారు. హెచ్ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పీవీ బ్రహ్మనందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్యాస్ పైపులైన్ ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలి


లొల్లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ధర్మారావు

రాయవరం: రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో గ్యాస్ పైపులైన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పైపులైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ జనరల్ మేనేజరు ధర్మారావు తెలిపారు. మండలంలోని లొల్ల పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం రైతులతో పైపులైన్ సంరక్షణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ధర్మారావు మాట్లాడుతూ పొలాల్లో నుంచి గ్యాస్ పైపులైన్ వెళ్లే ప్రాంతంలో చెట్లను నాటరాదని, బావులు, బోరు బావులు, గుంతలు తవ్వరాదని, ఎటువంటి శాశ్వతమైన కట్టడాలను నిర్మించరాదన్నారు. గ్యాస్ పైపులైన్ ప్రాంతంలో మంటలు వేయరాదని రైతులకు సూచించారు. సమావేశంలో సర్పంచ్ చాట్రాతి జానకిరాంబాబు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చేవా సత్యనారాయణ పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు

ఆలమూరు: మండలంలోని పెదపళ్ల, చొప్పెల్ల పీహెచ్‌సీల గ్రామ సచివాలయాల పరిధిలో ఆరోగ్య సిబ్బంది శనివారం చిన్నారులకు టీకాలు అందజేశారు. వైద్యాధికారులు, పి.భవానీశంకర్, డి.మల్లికార్జున ఆధ్వర్యంలో ఆలమూరు-2, కలవచర్ల, పినపళ్ల, సందిపూడి, జొన్నాడ శివారు మూలాటి రేవు, చొప్పెల్ల, మోదుకూరు, నవాబుపేట, మడికి శివారు మల్లవానితోట, మూలస్థాన అగ్రహారం తదితర గ్రామాల్లో అనేక మంది చిన్నారులకు ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ సిబ్బంది టీకాలు వేశారు. ఈ టీకాల ప్రక్రియను సీహెచ్‌ఓ పి.రాధాకృష్ణ, హెచ్ఈ ఏవీవీ రాజా అక్కుల, సూపర్‌వైజర్లు పీవీ రమణారావు, ఎస్.వెంకటేశ్వర్లు, పి.ఉమ, సీహెచ్ బేబి పర్యవేక్షించారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


గొల్లపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ


వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ బోస్ తదితరులు


అర్తమూరులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అన్నపూర్ణ, విజయభాస్కరరెడ్డి, నాయకులు

పేదల గుండెల్లో దేవుడు వైఎస్సార్

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి

రామచంద్రపురం రూరల్: విద్య, వైద్యం కోసం నిరుపేదలు అప్పుల పాలై పేదరికం చేతిలో ఓడిపోతున్నారని గుర్తించి ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా పేదరికం అనే రాక్షసిని ఓడించి పేదల గుండెల్లో మహానేత వైఎస్సార్ దేవుడిగా నిలిచిపోయారని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. ద్రాక్షారామలో శనివారం మహానేత వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మంత్రి వేణు మాట్లాడుతూ పేదల పిల్లలు ఇంజినీరింగ్, వైద్యం తదితర ఉన్నత చదువులు చదువుకుని, ఉన్నత ఉద్యోగాలు పొందడం ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసిన మహనీయుడు వైఎస్సార్ అన్నారు. అదే విధంగా అనారోగ్యం తలెత్తినప్పుడు అప్పుల పాలై ఆర్థికంగా చితికిపోతున్న పేదల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ధనవంతులు మాత్రమే వైద్యం చేయించుకోగల పెద్దపెద్ద ఆసుపత్రుల్లో పేదలు కూడా ఉచితంగా వైద్యం పొందేలా చేసి వారిని ఆదుకున్నారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్ తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ తండ్రి నాలుగడుగులు వేస్తే ముఖ్యమంత్రి పది అడుగులు ముందుకు వేసి నవరత్నాల పథకాల ద్వారా పేదలు పేదరికంపై జయించే ఆయుధాలను వారికి ఇస్తున్నారన్నారు.


ద్రాక్షారామలో వైఎస్సార్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న మంత్రి వేణు

పల్లెల్లో మహానేతకు ఘన నివాళి

మహానేత డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకుని మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు. ఊరూ వాడా మహానేత విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ద్రాక్షారామలో వైఎస్సార్ విగ్రహం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఆయన తనయుడు యువనేత నరేన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ తాతపూడి ప్రసన్న విజయకుమార్, వైస్ ఎంపీపీలు నరాల రాజ్యలక్ష్మి, శాకా బాబీ, సర్పంచ్‌లు కొత్తపల్లి అరుణ, వీరబోయిన సూరిబాబు, నక్కిన దొరబాబు, మల్లిమొగ్గల శ్రీధర్, ఎంపీటీసీలు తదితరులు పూలమాల వేసి నివాళి అర్పించారు.


పాణింగపల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రామచంద్రపురంలో..

రామచంద్రపురం: ప్రజల కోసం ప్రజల కష్టాలను తీర్చేందుకు జన్మించిన ప్రముఖ రాజకీయ నేతల్లో మహానేత వైఎస్సార్ ఒకరని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకుని ఆయనకు రామచంద్రపురం నియోజకవర్గంలో శనివారం నివాళులర్పించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మంత్రి వేణు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ సారధిగా ఎన్నో పథకాలను అమలు చేసి పేదల హృదయాల్లో చెరగని ముద్రవేశారని కొనియాడారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. మహిళా సాధికారతకు నిజమైన అర్థం తీసుకువచ్చేందుకు పావలా వడ్డీ తీసుకువచ్చి అక్కలకు, చెల్లెళ్లకు అన్నగా తమ్ముడి నిలిచారన్నారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు వైఎస్ జగన్ నడుస్తున్నారని అన్నారు. మంత్రి తనయుడు నరేన్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కౌన్సిలర్‌లు గాదే సీతారామలక్ష్మి, కేతా శ్రీను, వాడ్రేవుసాయిప్రసాద్, పార్టీ పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, పార్టీ నాయకులు కంచుమర్తి బాబూరావు, పెంటపాటి శ్రీను, పాలపర్తి మధు, కొండేపూడి సురేష్, మల్లిడి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బోస్ కార్యాలయంలో..

పట్టణంలోని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ బోస్ క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదల అభ్యుతికి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి డాక్టర్ వైఎస్సార్ పాలన సాగించారని కొనియాడారు. ఆయన పాలనలో ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉన్నారన్నారు. అదే ఒరవడి ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, సంక్షేమ సారథిగా పేరుగాంచిన తండ్రి అడుగుజాడల్లో జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. బోస్ తనయుడు సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.


మండపేటలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

కె.గంగవరంలో..

కె.గంగవరం: మండలంలోని పలు గ్రామాల్లో దివంగత సీఎం డాక్టర్ వైఎస్సార్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. కె.గంగవరం బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ పంపన నాగమణి, జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, మండల కన్వీనర్ తోకల శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ సలహా కమిటీ సభ్యుడు బత్తుల అప్పారావు, సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు. యర్రపోతవరంలో సర్పంచ్ రాంబాబు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పలు గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు.

కాజులూరులో..

కాజులూరు: దివంగత సీఎం వైఎస్సార్ మరణంలేని మహనీయుడని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను శనివారం మండల గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు, అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు. గొల్లపాలెంలో గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల పేదలకు లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అలాగే పలు గ్రామాల్లో ఆయా నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షులు గుబ్బల ఏసురాజు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోతు రాజు బాబూరావు, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కాకతీయ రాజు, సత్తి శ్రీరామరెడ్డి, టేకుమూడి దుర్గారావు, ఎంపీటీసీలు జొన్నకూటి పద్మజ, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ పెంకే సత్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైఎస్ పాలన స్వర్ణయుగం

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక రాజారత్న సెంటర్‌లోని వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జగ్గంపేట నియోజకవర్గ అబ్జర్వర్ వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు, రెడ్డి రాజుబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో వైఎస్ పాలన కాలం స్వర్ణయుగాన్ని తలపించిందని ఎమ్మెల్సీ తోట అన్నారు. వైఎస్ బాటలోనే ఆయన తనయుడు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు. పార్టీ అర్బన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, విప్ పోతంశెట్టి ప్రసాద్, సొసైటీ చైర్మన్ పెంకే గంగాధర్, రూరల్ కన్వీనర్ పిల్లా వీరబాబు, పట్టణ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, పార్టీ నాయకులు సూరంపూడి సత్యప్రసాద్, కుడిపూడి రాంబాబు, కుక్కల రామారావు, పలివెల సుధాకర్, ముక్కా దాలయ్య, దుగ్గిరాల రాంబాబు, తాడి రామారావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్తమూరులో సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మండల మాజీ ఉపాధ్యక్షుడు విజయభాస్కరరెడ్డి దంపతులు, పార్టీ నాయకులు చిర్ల జయరామ్‌రెడ్డి, గొలుగూరి సందీప్‌రెడ్డి తదితరులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేశవరంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ ముక్కపాటి శ్రీనివాస్, పార్టీ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, తుపాకుల ప్రసన్నకుమార్, ద్వారపూడిలో సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉప సర్పంచ్ తులా శేషారావు, సొసైటీ చైర్మన్ తులా శ్రీరంగారావు, వైస్ ఎంపీపీ గజ్జి వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు దంతులూరి శ్రీరామవర్మ, మండల సేవాదళ్ కన్వీనర్ పోతుల రాంబాబు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏడిదలో వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరిబాబు, చిలుకూరి బుజ్జి తదితరులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెర్నిపాడులో సర్పంచ్ గారపాటి సౌజన్య, అశోక్‌కుమార్ దంపతులు, పాలతోడులో సర్పంచ్ పిల్లా వెంకటలక్ష్మి, అరవరాజు దంపతులు, ఏడిద సీతానగరంలో సర్పంచ్ వరదా లక్ష్మి, ఉప సర్పంచ్ వరదా చక్రవర్తి, మారేడుబాకలో మట్టపర్తి గోవిందరాజులు, జెడ్ మేడపాడులో పార్టీ అధ్యక్షుడు తోరం శ్రీనివాస్, ఎంపీటీసీ దేవు ప్రసాద్‌నాయుడు తదితరులు వైఎస్‌కు నివాళులర్పించారు.


రాయవరంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటరమణ తదితరులు


టేకిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు

కపిలేశ్వరపురం: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ విప్ పలివెల మధు, ఎంపీటీసీ సభ్యుడు మేడిశెట్టి దుర్గారావు, సర్పంచ్ సీహెచ్.మంగాయమ్మ, నాయకులు నక్కా సింహాచలం, పసలపూడి శ్రీనివాస్, పేరాబత్తుల రామకృష్ణ, మేడిశెట్టి దుర్గారావు, కట్టా మురళి పాల్గొన్నారు.

రాజన్నా.. మీ సేవలు మరువలేమన్నా..

రాయవరం: రాజన్నా..మీ సేవలు మరువలేమన్నా అంటూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని వైఎస్సార్ సీపీ నాయకులు గుర్తు చేసుకుని ఆయన సేవలను కొనియాడారు. వైఎస్సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకుని రాయవరం మండలంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాయవరంలో సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఎంపీపీ నౌడు వెంకటరమణ, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ తేతల సుబ్బరామారెడ్డి, ఉప సర్పంచ్ బొడ్డు శ్రీను, ఎంపీటీసీ గంటి రోజా, మండల కోఆప్షన్ సభ్యుడు పోలిమాటి సుధాకర్ తదితరులు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమేశ్వరంలో సర్పంచ్ ఆరిఫ్, ఎంపీటీసీ కాళ్ల అప్పారావు, మాజీ ఎంపీటీసీ కోట వెంకట్రావు తదితరులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. మండలంలోని పసలపూడి, మాచవరం, లొల్ల, వి.సావరం, వెదురుపాక, చెల్లూరు, వెంటూరు, కూర్మాపురం, కురకాళ్లపల్లిలో వైఎస్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

రాఖీలు కట్టిన ఓం శాంతి భక్తులు

కాజులూరు: మండల గ్రామాల్లో ఓం శాంతి భక్తులు నిర్వహించిన రాఖీ పండగ ప్రత్యేకత సంతరించుకుంది. రక్షబంధన్ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గొల్లపాలెం, మొగలిపాలెం, ఆర్యావటం తదితర గ్రామాల్లో ఓం శాంతి భక్తులు శనివారం ఇంటింటా పర్యటించి ఆడ, మగ అన్న భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ రాఖీలు కట్టారు. గొల్లపాలెంలో కాజులూరు ఓం శాంతి ఆశ్రమ నిర్వాహకురాలు బీకే రామలక్ష్మి మాట్లాడుతూ మనసా, వాచా, కర్మణా ప్రతి ఒక్కరూ పరమాత్ముడిపై మనస్సు లగ్నం చేయగలిగితే ఎల్లప్పుడూ ఆయన ఆశీస్సులు పొందగలుగుతామన్నారు. చేతికి కట్టిన రాఖీ వలే ఒకరికొకరు ఆత్మీయ బంధాలను కల్పించుకుని భగవంతునిపై ఆధ్యాత్మిక బంధాన్ని కలిగి ఉండాలన్నారు.


గొల్లపాలెంలో ఇంటింటా పర్యటించి రాఖీలు కడుతున్న ఓం శాంతి భక్తులు

వెంకటాయపాలెంలో వైఎస్సార్ పొలంబడి

రామచంద్రపురం రూరల్: డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా ఆరో వారం పొలంబడి కార్యక్రమం మండలంలోని వెంకటాయపాలెంలో శనివారం మండల వ్యవసాయ అధికారి ఎస్.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు కాండం తొలచు పురుగు జీవిత చక్రం గురించి వివరించారు. భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రైతులు పొలంలో పరిశీలించిన అంశాలను చార్టుల రూపంలో వారితో గీయించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు రేవతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పరిశీలన

మండపేట: స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం శనివారం మండపేటలో పర్యటించారు. నలుగురు సభ్యులతో కూడిన బృందం పట్టణంలోని ఐదు వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ తీరుపై స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులు ప్రతి రోజూ వస్తున్నారా?, డ్రెయిన్లు శుభ్రం చేస్తున్నారా?, తడిచెత్త పొడిచెత్త విభజన, చెత్త సేకరణపై ఆరా తీశారు. సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు పట్టణంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించనున్నట్లు బృంద సభ్యులు తెలిపారు.


పారిశుధ్య నిర్వహణపై వివరాలు సేకరిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం సభ్యులు

కోనసీమలో కొబ్బరికి పూర్వ వైభవం

కొత్తపేట: కోనసీమలో కొబ్బరికి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా శాస్త్రీయ కృషి జరుగుతుందని అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ వి.గోవర్ధనరావు అన్నారు. ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కొత్తపేట మండలం వానపల్లి శివారు నారాయణలంకలో వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉద్యాన శాఖాధికారి డాక్టర్ జి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొబ్బరి తెగుళ్ల నివారణ శాస్త్రవేత్తలు డాక్టర్ గోవర్ధన్‌రావు, కిరీటి ముఖ్యఅతిథులుగా పాల్గొని కల్పవృక్షంగా భావించే కొబ్బరి చెట్టుకు పసుపు, కుంకుమ, పువ్వులు వేసి, కొబ్బరికాయలు కొట్టి దండలు వేశారు. కొబ్బరి రైతుల అవగాహన సదస్సులో డాక్టర్ గోవర్ధన్ మాట్లాడుతూ కొబ్బరి సాగులో విస్తీర్ణ పరంగా నాలుగో స్థానంలో ఉన్న ఏపీ ఉత్పాదకతలో మాత్రం ముందంజలో ఉందన్నారు. 2015 నాటి కొబ్బరి లెక్కలు ప్రకారం హెక్టార్‌కు సగటున ఏడాదికి ఉత్పత్తి చేసే కాయలు లెక్కగడితే కేరళలో 7,486, కర్నాటకలో 9,745, తమిళనాడులో 14,872 ఉండగా ఏపీలో మాత్రం 14,997 గా ఉన్నాయన్నారు. అప్పట్లో 184.4 కోట్ల కొబ్బరి కాయల ఉత్పత్తి జరగ్గా మొత్తం దేశీయ ఉత్పత్తిలో ఏపీ వాటా 8.44 శాతంగా ఉందన్నారు. అత్యధిక విస్తీర్ణంతో కొబ్బరి పంట కోనసీమ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందన్నారు. అయితే 1996లో వచ్చిన పెను తుపాను కోనసీమ కొబ్బరిపై పెను ప్రభావం చూపిందన్నారు. అప్పట్లో అత్యధికంగా కొబ్బరి చెట్లు నేలకొరగడంతో పాటు తరువాత వివిధ తెగుళ్లు వ్యాపించాయన్నారు. వాటిని నివారిస్తూ మేలైన కొబ్బరి ఉత్పత్తులకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరో వైపు కొబ్బరి తోటల పెంచడానికి ప్రభుత్వం వివిధ ప్రోత్సాహక పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇంకా కొబ్బరి యాజమాన్య పద్ధతులు, కొబ్బరిపై వ్యాపించిన తెల్లదోమ నివారణ, బదనికలు ఉపయోగం, మొవ్వకుళ్లు తెగులు నివారణ, కోకోనట్ ఐడీఎం స్పెషల్ అనే ఉత్పాదన ఉపయోగం, అధిక దిగుబడులు, ఆదాయం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.


నారాయణలంకలో కొబ్బరి చెట్టుకు పూజలు చేస్తున్న శాస్త్రవేత్తలు గోవర్ధన్, కిరీటి

అంబాజీపేటలో..

అంబాజీపేట: సంక్షోభంలో ఉన్న కొబ్బరి రైతులు అదనపు ఆదాయం పొందేందుకు కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కిరిటీ, అనూషలు అన్నారు. ప్రపంచ కొబ్బరి దినోత్సవం సందర్భంగా అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రంలో కొబ్బరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు.

రక్తదానం

కపిలేశ్వరపురం/మండపేట: జనసేన పార్టీ అధినేత, సినీనటుడు పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం అంగరలో ఏర్పాటు చేసిన శిబిరంలో 105 మంది యువకులు రక్తదానం చేశారు. శిబిరాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ళ లీలాకృష్ణ ప్రారంభించారు. మండపేట టౌన్‌హాలు, అంధుల పాఠశాల, మయూరి వృద్ధాశ్రమం వద్ద అన్నదానం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

కె.గంగవరంలో..

కె.గంగవరం: మండలంలోని పామర్రులో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రామచంద్రపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 80 మంది రక్తదానం చేశారు. ఎంపీటీసీ జానకిరామ్, మండల అధ్యక్షుడు చిర్రా రాజ్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రామచంద్రపురం: జనసేన నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పట్టణంలోని చోడవరం రోడ్డులోని అష్టలక్ష్మి అమ్మవారి ఆలయంలో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు సుమారు 1200 మందికి పైగా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. మెయిన్‌రోడ్డు సరస్వతీ ఆలయం పక్కన ఉన్న బాలురు హాస్టల్, ముచ్చిమిల్లి రోడ్డు దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఛత్రపతి శివాజీ వలంటరీ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంప్ సుమారు 120 మంది రక్తదానం చేశారు. కిరణ్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో పార్టీ కార్యాలయంలో 63 మందికి ఉచిత కంటి పరీక్షలు చేసి సేవలందించారు.

కిక్కిరిసిన వేంకటేశ్వరుని ఆలయం

అయినవిల్లి: మండలంలోని నల్లచెరువులో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. స్వామికి ఆలయ ప్రధానార్చకుడు చక్రవర్తుల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి కానుకలు, మొక్కులు చెల్లించారు.